## అధ్యాయము 4

# మోషేకు దేవుని పిలుపు

## (భాగము 2)

అధ్యాయము 4 మోషే పిలుపును కొనసాగిస్తుంది. ఐగుప్తులో నుండి దేవుని ప్రజలను బయటకు ఎందుకు నడిపించలేకపోవడానికి మరో రెండు కారణాలను వ్యక్తపరుస్తున్నాడు. ఆయన యొక్క మొదటి సాకు ఏంటంటే ఇశ్రాయేలు ప్రజలు ఆయనను నమ్మరు. ఈ సాకుకు ప్రతిస్పందనగా, దేవుడు తాను జరిగించు మూడు గుర్తులను మోషేకు ఇచ్చాడు: (1) ఆయన కర్ర పాముగా మారుతుంది (4:1-5); (2) ఆయన చేయి కుష్టుగా మారుతుంది (4:6-8); మరియు (3) ఆయన నీరును పోసినప్పుడు అది రక్తముగా మారుతుంది (4:9). మోషే యొక్క రెండవ సాకు ఏంటంటే ఆయన నేర్పరియైన వాడను కాను, నాలుక మాంద్యము గలవాడనని చెప్పెను (4:10, 11). నీవు మాట్లాడినప్పుడు నీ నోటికి తోడైయుందునని దేవుడు సమాధానమిచ్చెను (4:12). చివరగా, "మరొకరిని పంపుమని" మోషే చెప్పినప్పుడు ఆ స్పందన దేవునికి కోపమును తెచ్చెను (4:13, 14). అప్పుడు దేవుడు మోషేకు ప్రతినిధిగా అహరోనును నిలబెట్టెను (4:14-17).

మోషే మిద్యాను నుండి వెళ్లిపోవుటను కథ కొనసాగిస్తుంది. ఐగిప్తు తిరిగి వెళ్లుటకు తన మామయైన యిత్రో నుండి మోషే అనుమతిని కోరుకొన్నాడు (4:18). దేవుడు తన పని కొరకు తనను మరల పిలుచుకొన్నప్పుడు (4:19), మోషే తనతో తన యొక్క భార్యను మరియు యిద్దరు పిల్లలను తీసికొని బయలుదేరెను (4:20). ఆయన వెళ్లినప్పుడు, ఆయన ఏమి చేయవలెనో దేవుడు మరొక్కసారి చెప్పి దానికి తరువాత జరుగబోవు మరింత సమాచారమును జతపరచెను (4:21-23). అప్పుడు, మార్గంలో, దేవుడు ఆయనను చంపేవాడు, కానీ సిప్పోరా వారి కుమారుడకు సున్నతి చేసినప్పుడు అతడు రక్షింపబడెను (4:24-26).

మోషే పరిచర్య ఆరంభముతో అధ్యాయము ముగుస్తుంది. ఆయన తన సహోదరుడను అరణ్యములో కలసెను, మరియు వారిద్దరు కలసి ఐగుప్తులోని ఇశ్రాయేలీయుల యొద్దకు వచ్చెను. మోషే సూచనలను ప్రజలు చూచినప్పుడు, ఆయన చెప్పబోవుచున్నది వారు నమ్మిరి. వారి బాధలో దేవుని యొక్క మహా గొప్ప కనికరమును గూర్చి వారు వినినప్పుడు, వారు ఆయనను ఆరాధించిరి (4:27-31).

## మోషే యొక్క మూడవ స్పందన: “వారు నన్ను నమ్మరు” (4:1-9)

**1అందుకు మోషే - చిత్తగించుము; వారు నన్ను నమ్మరు నా మాట వినరు -
యెహోవా నీకు ప్రత్యక్షము కాలేదందురు అని ఉత్తరమియ్యగా 2యెహోవా - నీ చేతిలోనిది
ఏమిటి అని అతని నడిగెను. అందుకతడు - కఱ్ఱ అనెను అప్పుడాయన - నేలను దాని
పడవేయుమనెను. 3అతడు దాని నేల పడవేయగానే అది పామాయెను. మోషే
దానినుండి పారిపోయెను. 4అప్పుడు యెహోవా - నీ చెయ్యి చాపి దాని తోక
పట్టుకొనుమనగా, అతడు తన చెయ్యి చాపి దాని పట్టుకొనగానే అది అతని చేతిలో కఱ్ఱ
ఆయెను. 5ఆయన - దానిచేత వారు తమ పితరుల దేవుడైన యెహోవా, అనగా
అబ్రాహాముదేవుడు ఇస్సాకు దేవుడు యాకోబు దేవుడు నీకు ప్రత్యక్షమాయెనని
నమ్ముదురనెను. 6మరియు యెహోవా - నీ చెయ్యి నీ రొమ్మున ఉంచుకొను మనగా,
అతడు తన చెయ్యి రొమ్మున ఉంచుకొని దాని వెలుపలికి తీసినప్పుడు ఆ చెయ్యి
కుష్ఠముగలదై హిమమువలె తెల్లగా ఆయెను. 7తరువాత ఆయన - నీ చెయ్యి మరల నీ
రొమ్మున ఉంచుకొనుమనగా, అతడు తన చెయ్యి మరల తన రొమ్మున ఉంచుకొని తన
రొమ్మునుండి వెలుపలికి తీసినప్పుడు అది అతని మిగిలిన శరీరమువలె ఆయెను.
8మరియు ఆయన - వారు నిన్ను నమ్మక, మొదటి సూచననుబట్టి వినకపోయిన యెడల
ఎండవ దానిబట్టి విందురు. 9వారు ఈ రెండు సూచనలనుబట్టి నమ్మక నీమాట
వినకపోయిన యెడల నీవు కొంచెము ఏటి నీళ్లు పోసి యెండిన నేలమీద పోయవలెను.
అప్పుడు నీవు ఏటిలోనుండి తీసిన నీళ్లు పొడినేలమీద రక్తమగుననెను.**

**వచనము 1.** ఫరో ఆయనను **నమ్మాలని** కాదు మోషే యొక్క అభిప్రాయం, కానీ ఇశ్రాయేలీయులు ఆయనను నమ్మాలని! ఆయన ఐగుప్తును మరకైన కీర్తితో విడిచిపెట్టి మరియు స్పష్టంగా నలభై సంవత్సరాలు తిరిగి రాలేదు. “వారి పితరుల యొక్క దేవుడు” (4:5) మోషేకు **ప్రత్యక్షమాయెను** అని ప్రజలు నమ్మకపోతే, ఫరో విడిచిపెట్టుటకు (ఆ దేశమును) అనుమతించినను వారు ఆయన మాట **వినరు** లేదా ఆయనను అనుసరించరు. వాస్తవంగా, అరణ్యంలో వారు గడిపిన సమయమంతటిలో, మోషే యందు ప్రజల యొక్క నమ్మకం ఒక ప్రాముఖ్యమైన అంశంగా కొనసాగింది.

**వచనములు 2, 3.** ఇశ్రాయేలీయులు ఆయనను నమ్ముటకు కావలసిన విషయములను ఇస్తానని మోషే ప్రశ్నకు దేవుడు ప్రత్యుత్తరమిచ్చాడు: అధ్బుతాలు చేయుటకు మోషే యొక్క సామర్థ్యం. ఆ సమయం నుండి కూడా, ఒక సత్యమైన ప్రవక్తకు లక్షణం ఏంటంటేఅతడు ప్రామాణికమైన సూచక క్రియలు చేసేవాడిగా ఉండాలి. మోషే వలె యేసు కూడా ప్రవక్తే (ద్వితీ. 18:15-22; అపొ. 3:22) ఆయన అద్భుతాలు చేసాడు తద్వారా ప్రజలు ఆయనను ఆలకించి మరియు విశ్వసించారు.

మొదటి అద్భుతంగా, మోషేను తన చేతిలోనున్న **కఱ్ఱను** (מַטֶּה, *matteh*), కాపరి కఱ్ఱను **పడవేయమని** దేవుడు ఆజ్ఞాపించెను. మిద్యానులో మోషే తన మామ యొక్క మందను మేపుచుండెడివాడు (3:1), కాబట్టి తన **చేతిలో** (יָד, *yad*). ఈ కఱ్ఱను పట్టుకొనడం సహజం. “చెయ్యి” అనేది ఈ అధ్యాయంలో ఒత్తి చెయ్యడం కొరకు తరచు

ఉపయోగించారు. దేవుని "శక్తిగల హస్తము"మోషే యొక్క మానవ హస్తము ద్వార తన కార్యములను జరిగిస్తుంది (3:19పై వ్యాఖ్యానం చూడండి). మోషే తన కఱ్ఱను నేలపై పడవేసినప్పుడు, అది **సర్పముగా** మారెను. సహజంగా, అతడు భయంతో స్పందించి మరియు **దాని నుండి పారిపోయెను.**

**వచనములు 4, 5.** అప్పుడు దేవుడు మోషేతో **చెయ్యిచాపి దాని [సర్పము] తోకపట్టుకొనుమని** చెప్పెను. దేవుని పట్ల మోషే యొక్క విశ్వాసం స్పష్టమైనది ఎందుకంటే అలాటి కార్యమునకు ఫలితం కాటు వేయబడడం. ఆయన లోబడినప్పుడు, ఆ సర్పము మరల **కఱ్ఱగా** మరిపోయెను. తరువాత, ఈ అద్భుతమును మోషే ఇశ్రాయేలీయుల ముందు చేసెను మరియు అది వారు **నమ్మే** విధంగా చేసెను (4:29-31). అదే అద్భుతము ఫరో యెదుట కూడ ప్రదర్శించబడింది, కానీ ఆయన వినలేదు (7:8-13).

**వచనము 6.** రెండవ అద్భుతములో కూడ మోషే **హస్తము** ఉంది, దేవుడు దానిని తన **రొమ్మున** (חֵיק, *cheyq*) ఉంచుకొనమని చెప్పెను. ఈ విషయంలో, పదము రొమ్మును కప్పిన వస్త్రపు మడతను సూచిస్తుంది (కీర్త. 74:11; సామె. 6:27; 16:33). మోషే తన హస్తమును తీసివేసినప్పుడు, అది **కుష్టముగలదై హిమమువలె తెల్లగా నుండెను.** ఇదే వివరణ సంఖ్యా. 12:10లో మిర్యాము దేవునిచే తీర్పు తీర్చబడినప్పుడు కనిపిస్తుంది. ఈ చర్మ రోగము యొక్క తీవ్రత ఆహారను స్పందనలో కనిపిస్తుంది: "తన తల్లి గర్భములోనుండి పుట్టనప్పటికే సగముమాంసము క్షీణించిన శిశు శవమువలె ఆమెను ఉండనియ్యకుమని చెప్పెను!" (సంఖ్యా. 12:12).

**వచనములు 7, 8.** తరువాత, దేవుడు మోషేతో ఈ క్రమమును మరల చేయమని చెప్పెను. చేసిన తరువాత, **ఆయన హస్తము . . . అతని మిగిలిన శరీరము వలె ఆయెను.** ఆయన హస్తము మరల తిరిగి మొదటి స్థితికి రావడం మోషేకు ఉపశమనమును కలిగించింది. ఒకవేళ ఇశ్రాయేలీయులు **మొదటి సూచనను**, కర్ర సర్పముగా మారుటను అంగీకరించని యెడల, వారు **రెండవ దానిని**, మోషే చెయ్యి కుష్టుగా మారుటను **అంగీకరింతురు.** ఈ రెండవ సూచన ఇంతకు మునుపు ఇశ్రాయేలీయుల మధ్య జరిగింది మరియు దాని ఫలితంగా వారు నమ్మారనడంలో అనుమానం లేదు (4:29-31).

**వచనము 9.** మూడవ సూచన ఏంటంటే మోషే **నైలు నది నుండి నీరును** తీసుకోవడం. ఐగుప్తు పొలాలలో నీటిపారుదల కొరకు ఈ ప్రాముఖ్యమైన నది ఉపయోగపడేది, మరియు దాని యొక్క వార్షిక వరదలు కూడ నేలను భర్తీ చేసేవి. తదుపరి, ఈ నది రవాణాకు అనుకూలమైన రీతిలో ఉపయోగించబడేది. ఈ ప్రయోజనాలన్నిటి ద్వార, నైలు నది ఒక దేవతగా పరిగణించబడేది. ఎప్పుడైనా మోషే నైలు నది యొక్క నీరును తీసి **ఎండిన నేలమీద పోసినప్పుడు**, అది **రక్తమాయెను.** ఈ విలువైన వనరు పూర్తిగా పనికి రాకుండా పోతుంది.

మోషేను దేవుని ప్రతినిధిగా అంగీకరించుటకు తన ప్రజలను ప్రోత్సహించుటకు దేవుడు మోషేకు మూడు సూచనలు ఇచ్చాడు. ప్రజలకు అవసరమైన విశ్వాసమును కలిగించుటకు మూడు తగినంత అద్భుతమైనవి. మరియు ఈ మూడింటిలో విధ్వంసక, ప్రతికూల పరిణామాలు ప్రతి ఒక్క దానికి ఉన్నాయి: కఱ్ఱ సర్పముగా మారడం

ప్రమాదకరం, మానవుని చేయి కుష్టుగా మారడం భయంకరం, మరియు నీరు రక్తముగా మారడం విధ్వంసకం. అయితే, మొదటి రెండు సందర్భాలలో, పరిస్థితులు తిరగి మాములు స్థితిలోకి వచ్చినవి. ఈ సూచనలు తెగుళ్లను ముందుగా తెలియజేసినవి, కానీ మూడవ సూచన మాత్రం మొదటి తెగులుగా అయ్యింది (7:14-25).

## మోషే యొక్క నాల్గవ స్పందన:

## "నేను మాట నేర్పరిని కాను" (4:10-12)

**10అప్పుడు మోషే - ప్రభువా, ఇంతకు మునుపైనను నీవు నీ దాసునితో మాటలాడినప్పటినుండి యైనను, నేను మాట నేర్పరినికాను, నేనునోటి మాంద్యము నాలుక మాంద్యము గలవాడనని యెహోవాతో చెప్పగా 11యెహోవా - మానవునకు నోరిచ్చినవాడు ఎవడు? మూగవానినేగాని చెవిటివానినేగాని దృష్టిగలవానినేగాని గ్రుడ్డివానినేగాని పుట్టించిన వాడెవడు? యెహోవానైన నేనే గదా. 12కాబట్టి వెళ్లుము, నేను నీ నోటికి తోడైయుండి, నీవు ఏమి పలుకవలసినది నీకు బోధించెదనని అతనితో చెప్పెను.**

**వచనము 10.** మోషే చెప్పిన తరువాత సాకు ఏంటంటే నేను **నేర్పరినికాను**, అంటే అతడు "ఎక్కువ మాటలు గల వ్యక్తి" (אִישׁ דְּבָרִים, *'ish d^e barim*) కాడు. అతడు **నోటి మాంద్యము మరియు నాలుక మాంద్యము గలవాడనని** (כְבַד-פֶּה וּכְבַד לָשׁוֹן, *k^e bad peh uk^e bad lashon*) చెప్పెను. ఈ పదజాలం మరింత అక్షరార్థంగా ఇలా చెప్పవచ్చు "నోటి నిండా మాటల కలవాడు మరియు నాలుక మాంద్యము లేనివాడు." ఈ విషయాలలో గల మోషే యొక్క అర్థం ఏంటి? Sarna మూడు అవకాశాలను వివరించాడు: అతడు ప్రసంగ లోపం గలవాడు, ఐగుప్తీయుల భాషలో అతనికున్న స్పష్టతను పోగొట్టుకొనియుండవచ్చు, లేదా బహుశా తను ఒక ప్రసంగికుడిగా తగని వాడు అని భావించియుండవచ్చు.[1] అయితే, మోషే సొంత నేర్పరిలేనితనం అనేది సందర్భరహితం ఎందుకంటే అతని సందేశం దేవుని నుండి వచ్చింది అని Sarna చెప్పాడు (యిర్మీ. 1:6-9 చూడండి).

**వచనము 11. మూగవానినేగాని చెవిటివానినేగాని దృష్టిగలవానినేగాని గ్రుడ్డివానినేగాని** తానే చేసెనని దేవుడు ఖచ్చితంగా చెప్పాడు. విశ్వాసులు సాధారణంగా దేవుడు మానవులకు దృష్టిని కలుగజేస్తాడని అంగీకరించుటకు ఒప్పుకొంటారు గాని దేవుడు మానవులకు "మూగతనం లేదా చెవిటితనం . . . లేదా గ్రుడ్డితనం" కలుగజేస్తాడని అంగీకరించుటకు నిరాకరిస్తారు. అయితే, పాత నిబంధన గ్రంథము క్రమంగా యేమని బోధిస్తుందంటే జరిగే ప్రతిదీ కూడా దేవుని వలన లేదా దేవుని అనుమతితో జరుగుతుంది (యోబు 1:21, 22; ఆమోసు 4:6).

**వచనము 12.** మోషే సాకులకు దేవుని యొక్క తిరస్కారం యేమని స్పష్టం చేస్తుందంటే దేవుని ఏ పని నిమిత్తమై మోషేను ఎన్నుకొన్నాడో దానిని నెరవేర్చడానికి మోషేకు సహాయం చేస్తాడు. దేవుని సహాయ ఫలితంగా, "మాటల యందును ప్రవీణుడై

యుండెను" అని మోషేను గూర్చి క్రొత్త నిబంధన గ్రంథంలో చెప్పబడింది (అపో. 7:22; NIV).

## మోషే యొక్క ఐదవ స్పందన:

## "నీవు పంపతలంచిన వానినే పంపుమనెను" (4:13-17)

**[13]అందుకతడు - అయ్యో ప్రభువా, నీవు పంపతలంచిన వానినే పంపుమనగా [14]ఆయన మోషేమీద కోపపడి - లేవీయకాండముయుడగు నీ అన్నయైన అహరోను లేడా? అతడు బాగుగా మాటలాడగలడని నేనెరుగుదును, ఇదిగో అతడు నిన్ను ఎదుర్కొనవచ్చుచున్నాడు, అతడు నిన్ను చూచి తన హృదయమందును సంతోషించును; [15]నీవు అతనితో మాటలాడి అతని నోటికి మాటలు అందించవలెను, నేను నీ నోటికి అతని నోటికి తోడైయుండి, మీరు చేయవలసినదానిని మీకు బోధించెదను. [16]అతడే నీకు బదులు జనులతో మాటలాడును, అతడే నీకు నోరుగా నుండును, నీవు అతనికి దేవుడవుగా ఉందువు. [17]ఈ కఱ్ఱను చేతపట్టుకొనిదానితో ఆ సూచక క్రియలు చేయవలెనని చెప్పెను.**

**వచనము 13.** దేవుని పనిని అంగీకరించుటకు మోషే తన అయిష్టతను కొనసాగించెను. దేవుని నవీనమైన పిలుపుకు ఆయన స్పందించినప్పుడు, అతడు దేవునిని **ప్రభువా**, అని పిలచెను, అతడు "Yahweh"కు బదులుగా אֲדֹנָי (*'Adonay*) అను హెబ్రీ పదమును ఉపయోగించెను, ఈ పేరును దేవుడు ముఖ్యముగా ఎంచుకొన్నదని దేవుడు అన్నాడు.[2] అతడు దేవుని పిలుపును తిరస్కరించెను, ఆ పనికి అతనికి బదులుగా వేరొకని ఎన్నుకొనమని సలహా ఇచ్చెను.

ఒక సామాన్య వ్యక్తియైన మోషే దేవుని చేత, శాశ్వత సృష్టికర్త చేత పిలువబడినప్పుడు, ఆయన సంకోచించి మరియు సాకులు చెప్పాడు, లోబడకుండ ఉండుటకు మార్గమును వెతుకుటకు ప్రయత్నించాడు. పాఠకుడు అనుకొనే దానికి విరుద్ధంగా, దేవుడు మోషే పట్ల సహనం కలిగి ఉన్నాడు, ప్రతి సాకుకు మరియు ప్రతి అభ్యంతరమునకు ఆదరణ వాక్కులతో సమాధానమిస్తూ మోషే సమస్యల పట్ల శ్రద్ధ వహించాడు. మోషే సాకులు "విశ్వాసంలో సన్నగిల్లుటను ప్రతిబింబిస్తుంది . . . [పర్యవసానంగా] 3:1-4:17 వరకు దేవుడు మోషే ప్రశ్నలకు మరియు అభ్యంతరాలకు ఎంత సహనంగా మరియు సర్దుకుపోయే విధంగా దేవుడు స్పందించాడో చెప్పుకోదగినది."[3]

**వచనము 14.** వేరొకరిని పంపమని మోషే దేవునిని అడిగినప్పుడు, **దేవుని కోపంమోషేమీద రగులుకొనెను.** ఒక మెట్టు వరకు, దేవుడు సహనశీలుడు, కానీ ఆయన కోపపడగలడు లేదా కోపపడతాడు. ఆయనకు కోపము ఉన్నప్పటికీ కూడా, మోషేకు ప్రతినిధిగా ఉండుటకు **అహరోనును** ఇచ్చుట ద్వార దేవుడు మోషే సాకులకు స్పందించెను. మొదటి సారిగా, అహరోను కథలో పరిచయం చేయబడెను; ఇప్పటి వరకు

కూడ మోషే గురించే తల్లిదండ్రుల గురించి మరియు తన అక్క గురించే పాఠకులకు చెప్పబడెను (2:1, 4). అహరోను **లేవీయకాండముయుడిగా** చెప్పబడ్డాడు, ఇది అతడు తరువాత ఒక ప్రధాన యాజకునిగా ఉండుటకు ఒక వేదికగా చెప్పబడింది (2:1, 2 పై వ్యాకరణమును చూడండి). అహరోను అప్పటికే అతనిని ఎదుర్కొనుటకు మార్గంలో ఉన్నాడని మరియు అతని సహోదరుడు అతనిని చూచుటకు **సంతోషిస్తాడని** దేవుడు మోషేతో చెప్పెను.

**వచనములు 15-17.** ఐగుప్తులో నుండి దేవుని ప్రజలను విడిపించలేనని మోషే సాకులు చెప్పాడు, కానీ దేవుడు తనకు మరియు అహరోనుకు తోడుగా ఉంటానని హామీ ఇచ్చాడు. తన సహోదరుడైన అహరోనుతో మాట్లాడి మరియు అతని నోటికి మాటలు అందించవలెనని దేవుడు మోషేకు ఆజ్ఞాపించెను. దేవుడు తనతో మాట్లాడిన మాటలన్నీ తన సహోదరునికి అందించడం మోషే యొక్క బాధ్యత. అహరోను తిరిగి వాటిని [మోషే] బదులుగా జనులతో మాట్లాడును. ఆజ్ఞ యొక్క గొలుసు (క్రమం) స్పష్టంగా ఉంది: దేవుడు, మోషే, అహరోను. చివరకు, తనతో పాటు తన కఱ్ఱను తీసుకొనమని దేవుడు మోషేకు జ్ఞాపకం చేసెను తద్వారా ఆ కఱ్ఱతో అద్భుత క్రియలు దేవుడు జరిగిస్తాడు.

## దేవుని పిలుపును మోషే అంగీకరించి మరియు ఐగుప్తుకు తిరిగి వెళ్లుట (4:18-26)

### మోషే వెళ్లుట (4:18-20)

**18అటుతరువాత మోషే బయలుదేరి తన మామయైన యిత్రోయొద్దకు తిరిగి వెళ్లి - సెలవైనయెడల నేను ఐగుప్తులోనున్న నా బంధువులయొద్దకు మరల పోయి వారింక సజీవులై యున్నారేమో చూచెదనని అతనితో చెప్పగా యిత్రో - క్షేమముగా వెళ్లుమని మోషేతో అనెను. 19అంతట యెహోవా - నీ ప్రాణమును వెదకిన మనుష్యులందరు చనిపోయిరి గనుక ఐగుప్తుకు తిరిగి వెళ్లుమని మిద్యానులో మోషేతో చెప్పగా, 20మోషే తన భార్యను, తన కుమారులను తీసికొని గాడిదమీద నేక్కించుకొని ఐగుప్తుకు తిరిగి వెళ్లెను.**

**వచనము 18. మోషే** ప్రభువును ఎదుర్కొనిన పర్వతమును విడచి మరియు నలభై సంవత్సరములు తాను నివసించిన ప్రదేశమును విడవడానికి అనుమతి కొరకు తన **మామ యొద్దకు తిరిగి వెళ్లెను**. మోషే ఎదిగిన వాడైనప్పటికీ, సంవత్సరములలో పెద్దవాడైనప్పటికీ, తన మామ అధికారమునకు గౌరవమును అతడు చూపించెను. ప్రతిస్పందనగా, **యిత్రో** అతనికి **క్షేమముగా వెళ్లుమని** దీవెనను ఇచ్చెను.

**వచనము 19. మోషేతో** మరలా మాట్లాడుట అవస్యమని యెంచి, ఆయనను పిలచిన పనిని నెరవేర్చడానికి ఆ పనిని ముగించుటకు ఆయనను నియమించెను. ఉదారవాద విమర్శకులు అలాటి పునరావృత్తులలో ఒక సంపాదకుని యొక్క వివిధ

మూలల ఉపయోగమును స్పష్టంగా చూస్తారు. అయితే, ఈ విధమైన పునరావృత వాక్యభాగాలను కనీసం మూడు విధాలుగా వివరించవచ్చు:

(1) ఈ దినాలలో రచయితలు పదాల ఆర్థికవ్యవస్థకు విలువనిచ్చుటకు విరుద్ధంగా పురాతన రచయితలు పునరావృతాలను ఉపయోగించుట ద్వార వ్యక్తీకరణ సంపూర్ణత్వానికి విలువనిచ్చేవారు.

(2) పునరావృత్తాలు అవసరం కావచ్చు. మానవులు మతిమరుపుగా ఉంటారు కాబట్టి మళ్లీ మళ్లీ గుర్తు చేయడం అవసరం.

(3) పునరావృత్తాలు కేవలం పునరావృత్తాలు మాత్రమే కాదు, ఎందుకంటే ప్రతి కథనంలో మరింత సమాచారం జతచేయబడుతుంది. ఉదాహరణకు, ఈ వచనాలను పోల్చండి:

- 3:10లో దేవుడు చెప్పాడు, "నిన్ను ఫరో యొద్దకు పంపెదను; ఇశ్రాయేలీయులైన నా ప్రజలను నీవు ఐగుప్తులోనుండి తోడుకొని పోవాలెననెను."
- 4:19లో దేవుడు చెప్పెను, **నీ ప్రాణమును వెదకిన మనుష్యులందరు చనిపోయిరి గనుక ఐగుప్తుకు తిరిగి వెళ్లుము**.
- 4:21లో దేవుడు చెప్పెను, "నీవు ఐగుప్తునందు తిరిగి చేరిన తరువాత, చేయుటకు నేను నీ కిచ్చిన మహత్కార్యములన్నియు ఫరో యెదుట చేయవలెను సుమీ."

మొదటి వాక్యభాగంలో, తన ప్రజలను విడిపించుటకు ఆయన మోషేను ఐగుప్తుకు పంపుతానని దేవుడు చెప్పెను. రెండవ వాక్యభాగంలో, మోషే ప్రాణమును వెదకువారు చనిపోయారను మరింత సమాచారం జతచేయబడింది (2:15, 23 చూడండి), మూడవ దానిలో, పనిని ముగించుటకు ఆయన మోషేకు ఇచ్చిన మహత్కార్యములను జరిగించమని ఆయన మోషేకు హెచ్చరించెను అని చెప్పబడింది.

**వచనము 20.** దేవుని పిలుపుకు సమాధానంగా, **మోషే** ఐగుప్తు వెళ్లుటకు బయలుదేరెను, అతనితో **తన భార్యను** మరియు **తన కుమారులను** తీసుకొనెను. రెండవ కుమారుని గూర్చి చెప్పడం ఇదే మొదటి సారి. మొదటివాడైన, గెర్షోను, పేరుతో పాటు 2:22లో చెప్పబడ్డాడు; 18:4 వరకు కూడా రెండవ కుమారుని పేరు ఎలీయాజరు అని చెప్పబడలేదు. **మోషే దేవుని కఱ్ఱను తన చేత పట్టుకొని పోయెను** అని కూడా వాక్యంలో చెప్పబడింది. ఈ కాపరి కఱ్ఱ దేవుని కఱ్ఱగా మారెను, ఇది అధికారమునకు సూచన మరియు దీని ద్వార తన మిగుల పరిచర్యంతటిలో మోషే మహత్కార్యములు జరిగిస్తాడు.

## దేవుని నుండి మరింత సూచనలు (4:21-23)

**[21]అప్పుడు యెహోవా - మోషేతో ఇట్లనెను - నీవు ఐగుప్తునందు తిరిగి చేరిన తరువాత చేయుటకు నేను నీ కిచ్చిన మహత్కార్యములన్నియు ఫరో యెదుట**

**చేయవలెను సుమీ. అయితే నేను అతని హృదయమును కఠినపరచెదను, అతడు ఈ జనులను పోనియ్యడు. [22]అప్పుడు నీవు ఫరోతో - ఇశ్రాయేలు నా కుమారుడు, నా జ్యేష్ఠపుత్రుడు; [23]నన్ను సేవించునట్లు నా కుమారుని పోనిమ్మని నీకు ఆజ్ఞాపించుచున్నాను; వాని పంపనొల్లనియెడల ఇదిగో నేను నీ కుమారుని, నీ జ్యేష్ఠపుత్రుని చంపెదనని యెహోవా సెలవిచ్చుచున్నాడని అతనితో చెప్పుమనెను.**

**వచనములు 21-23.** అందుబాటులో నున్న పని కొరకు దేవుడు **మోషేను** సిద్ధపరచెను. మొదట, మోషే అద్భుతాలు చేయుటకు అప్పటికే శక్తినిచ్చి దేవుడు **ఆ మహత్కార్యములన్నియు ఫరో యెదుట చేయమని** చెప్పెను. ఆ సూచనలు ఉపయోగించుట ద్వార వారి ఉద్దేశాలు పెరుగుతాయి; ప్రారంభంలో ఇశ్రాయేలీయులు చూసి మరియు మోషేను నమ్మడానికి అవి ఇవ్వబడ్డాయి. రెండవదిగా, ఫరో వినడు అని మోషేకు తెలియజేసి మరియు **దేవుడు అతని హృదయమును కఠినపరుస్తాడని** తెలియజేసెను. మూడవదిగా, అతడు చివరి తెగులును - **జ్యేష్ఠపుత్రుని** మరణమును - ముందుగానే చెప్పెను మరియు ఇది ఫరో చేతిలో దేవుని జ్యేష్ఠ కుమారుడు (**ఇశ్రాయేలు**) అనుభవించిన దుర్వ్యవహారమునకు ఐగుప్తు జ్యేష్ఠ కుమారుల యొక్క మరణం శిక్షగా ఉందని ప్రకటించినట్లు ఉంది. ఇది "మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును" అను బైబిల్ నియమమును తెలియజేస్తుంది (గలతీ. 6:7). తరువాత ప్రవక్తలకు స్పష్టపరచిన విధంగానే దేవుడు మోషేకు కూడా స్పష్టం చేసాడు. ఏమనంటే అతని సందేశమును సంతోషముగా స్వీకరించరు.

## రక్తసంబంధమైన పెళ్లికుమారుడు (4:24-26)

**[24]అతడు; పోవు మార్గమున సత్రములో యెహోవా అతనిని ఎదుర్కొని అతని చంపచూడగా [25]సిప్పోరా వాడిగల రాయి తీసికొని తన కుమారునికి సున్నతిచేసి అతని పాదములయొద్ద అది పడవేసి - నిజముగా నీవు నాకు రక్తసంబంధమైన పెనిమిటివైతివనెను; అంతట ఆయన అతనిని విడిచెను. [26]అప్పుడు ఆమె - ఈ సున్నతినిబట్టి నీవు నాకు రక్తసంబంధమైన పెనిమిటివైతివనెను.**

**వచనములు 24-26.** నిర్గమకాండములో రక్తసంబంధమైన పెనిమిటి అను వాక్యభాగము అత్యంత క్లిష్ట వాక్యభాగాలలో ఒకటి. వ్యాఖ్యానకర్తలు ఈ సంఘటనకు అనేక వివరాలు ఇచ్చారు. అధ్యయన బైబిల్ నుండి క్రింది ఇవ్వబడిన గమనికలు సాధారణమైనవి:

> [నిర్గమ. 4:24-26] అనేది మోషే యొక్క మిద్యానీయ భార్యకు సున్నతి మూల చరిత్ర యొక్క పురాతన సంప్రదాయం (ఆది. 17:9-14) . . . [నిర్గమ. 4:24] దెయ్యాల దాడి యొక్క ప్రాచీన నమ్మకమును ప్రతిబింబిస్తుంది . . . ఆచారం యొక్క సకాల నటనతో పారద్రోలుతుంది. నిజానికి సున్నతి అనేది యుక్తవయస్సు లేదా వివాహ కర్మాగా పరిగణింపబడేది.[4]

ఈ వాక్యభాగమునకు ఇతరుల యొక్క వివరాలు ఏవనగా: (1) మోషే మరియు అతని కుటుంబము మిద్యానును విడచి వెళ్లేముందు, మిద్యానులో జన్మించిన కుమారునికి సున్నతి చేయుటద్వార మిద్యానీయుల యొక్క దేవునిని బుజ్జగించాలి.[5] (2) కథ వాస్తవమునకు మిద్యానీయుల కథ. దానిని మిద్యానీయుల నేపథ్యం ఉంది మరియు పుస్తకములో ముందుగా తెలియజేయబడింది; కథలో నున్న దేవుడు "Yahweh" అను పేరు గలిగిన మిద్యానీయుల దేవుడు.[6] (3) తన మోషే జ్యేష్ఠ కుమారునికి సున్నతి చేయలేదు ఎందుకంటే యిత్రో తన కుమార్తెను ఆయనకు ఇచ్చేడప్పుడు ఒక ఒప్పందంగా అతడు తన కుమారుని స్థానిక దేవతకు వాగ్దానం చేసుకున్నాడు; అందుచేత, విగ్రహారాధనను పరిత్యజించానని చూపించుటకు తన కుమారుని సున్నతిని దేవుడు ఆయన నుండి కోరాడు.[7] (4) దేవుని దూత మోషేను చంపడానికి చూచాడు ఎందుకంటే అతనికి అల్ప విశ్వాసం మరియు దేవుడు పిలచినప్పుడు అవిధేయతగా ఉండుటవలన.[8] ఈ వివరాలన్నీ ఒకే విధంగా ఉన్నాయి, మరియు ఒకవేళ అవి బైబిల్ కథనాలుగా చారిత్రక కథనాలుగా పరిగణించబడితే వాటిలో చాలా వరకు తిరస్కరించబడాలి.

వివిధ రకాల అనువాదాలు వాక్యభాగము వ్యాకరణ మరియు వేదాంతపరంగా కష్టమైనదని తెలియజేస్తుంది. ఉదాహరణకు, కథ ఈ సమాచారంతో ప్రారంభమౌతుంది: **యెహోవా అతనిని ఎదుర్కొని అతని చంపచూడగా.** ఈ ప్రతిపాదన సమస్యాత్మకమైనది. (1) దేవుడు ఎవరిని చంపాలని చూచాడు? దేవుని ఉగ్రతకు మోషేనే కారకుడు అని చాలా మంది వ్యాఖ్యానకర్తలు చెప్తారు, కానీ సర్వనామం యొక్క పూర్వం స్పష్టంగా లేదు; సర్వనామం "అతనిని" అనేది మోషేను సూచించవచ్చు లేదా అతని కుమారులలో ఒకనిని సూచించవచ్చు. (2) దేవుడు చంపాలని చూచిన వ్యక్తి మోషేయైతే, తన ప్రజలను ఐగుప్తు నుండి బయటకు తెచ్చుటకు ఆయనను ఎన్నుకున్న వెంటనే ఎందుకు ఇలా చేయాలి? (3) "దేవుడు అతనిని ఎదుర్కొనెను" అని వాక్యము ఎందుకు చెప్తుంది? దేవుడు తాను చెయ్యాలనుకొన్నది పరలోకం నుండి చేయలేడా? (4) "దేవుడు చంప*చూడాలనుకొన్నాడు*" లేదా "చంపాలని *ప్రయత్నించాడు*" అని వాక్యం ఎందుకు చెప్తుంది? (NRSV; నొక్కి చెప్పడం జతపరచబడింది). దేవుడు చేయలేనంత గొప్పదేదైనా ఉన్నదా? దేవుడు అతనిని చంపాలనుకుంటే, ఆయన ఎందుకు అలా చేయలేదు? కేవలం ఎందుకు *"చూడాలనుకొన్నాడు" లేదా "ప్రయత్నించాడు?"* దేవుడు ప్రయత్నించి విఫలమయ్యాడని పదముల యొక్క అర్థమా?

వాక్యభాగము యొక్క అర్థమును గ్రహించాలంటే, సమాధానమివ్వ వలసిన మొదటి ప్రశ్న ఏంటంటే "ఏమి జరిగింది?" ఏ చారిత్రక వాస్తవికతకు పదాలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి? రచయిత మానవుల వంటి భాష ఉపయోగిస్తున్నాడు; అది మానవుడు చేయగలిగిన దానిని దేవుడు చేసినట్టుగా పెట్టాడు, తద్వారా మానవులు తక్షణమే అర్థం చేసుకొంటారు (ఆది. 11:5లో దేవుడు దిగివచ్చి మానవులు కట్టుచున్న గోపురమును చూచెను అని చెప్పినట్లుగా). "దేవుడు అతనిని చంప చూచెను" అనేది మోషే అకస్మాత్తుగా ప్రాణాంతర వ్యాధికి గురవ్వడం లేదా మరో విధంగా ప్రాణహాని కలగడం ద్వార తన జీవితం ప్రమాదంలో ఉండుటను సూచిస్తుంది. ఆయన

చనిపోవుటకు సిద్ధంగా ఉన్నాడు. వ్యాధి లేదా గాయం ద్వార ప్రజలను ఎవరు చంపుతారు? పాత నిబంధన వేదాంతంలో, దేవుడు చేసాడు. ఒకవేళ అది మంచిది కాకపోతే, బాధపడు వ్యక్తి పట్ల దేవుని యొక్క చర్యలను పశ్చాత్తాపం లేదా పరిహారం వంటివి మార్చగలిగేవి.

అందుచేత, దేవుడు శ్రమను లేదా గాయమును పంపించెను దాని ఫలితంగా మోషే మరణంలో ఉన్నాడని చెప్పవచ్చు. **సున్నతి** సమస్యలను పరిష్కరించింది కాబట్టి, మోషే కుమారులలో ఒకనికి సున్నతి చేయడంలో విఫలమవ్వడం ఖచ్చితంగా శ్రమకు కారణం. దేవుడు అబ్రాహాముతో మరియు అతని సంతానముతో దేవుడు ఒక నిబంధన చేసుకొన్నాడు దానికి ఫలితంగా సున్నతి అనేది అవసరం (ఆది. 17), మరియు మోషే అబ్రాహాము సంతానం. ఒకవేళ మోషే తన కుమారులలో ఒకనికి సున్నతి చేయకపోతే, దేవుని పట్ల అతని అవిధేయత వలన దోషిగా నిలుస్తాడు.

మోషే భార్యయైన **సిప్పోరా తన కుమారుని యొక్క గోప్యాంగ చర్మమును కత్తిరించుట**ద్వార సున్నతి చేయబడింది. అందుచేత మోషే జీవితము అతని భార్య ద్వార రక్షించబడింది. సున్నతి తరువాత, ఆమె **చర్మమును మోషే పాదాలచెంత పడవేసింది.** ఆమె స్పందన ఆపరేషన్ నిర్వహించుటకు ఆమెకు కలిగిన కోపమును సూచిస్తుందని చాలా మంది వ్యాఖ్యానకర్తలు చెప్తారు.

సున్నతి తరువాత సిప్పోరా మోషేను **రక్తసంబంధియైన పెనిమిటి** అని ఎందుకు పిలిచిందో ఎవరికీ తెలియదు. ఊహాగానాల ద్వారా కలిగే అంచనాలు ఈ విధంగా చెప్తున్నాయి. చాలా కాలం క్రితం ఐగుప్తీయుడిని చంపిన మోషే దోషియైన వరునిగా ఉన్నాడని ఆమె చెబుతుంది, లేక ఇది తన వివాహ సంబంధంలో వరుడు సున్నతి పొందినప్పుడు ఉపయోగించు సాధారణ మిద్యాను సామెత అనే ఆలోచన కూడా ఇస్తుంది.[9] John Smith ద్వార ఒక ఆకర్షణీయమైన సలహా: "సిప్పోరా మోషేతో కేవలం ఈ విధంగా చెప్తుంది, 'రక్తపు నిబంధన - ద్వార ఇప్పటికే రెండుసార్లకు పైగా మరణము నుండి తిరిగి వచ్చిన నా భర్తవు.'"[10] వచనము 26లో గల చివరి వాక్యం ఎందుకు జతచేయబడిందంటే సిపోరా మాట పాఠకులకు ప్రసిద్ధమైనది. ఆమె ఈ ప్రకటన *ఎందుకు* చేసిందో వారికి తెలియడం అవసరం అని రచయిత ముందుగా గ్రహించాడు.

దగ్గరలో ఉన్న మోషే యొక్క మరణం మరియు తన కుమారుని యొక్క సున్నతి "ఎందుకు?" అను రెండవ ప్రశ్నకు సమాధానము ఇవ్వవలసి ఉన్నది. మోషేను దేవుడు ఎందుకు చంపాలనుకున్నాడు, మరియు ఈ సంఘటన నిర్గమాకాండములో ఎందుకు పొందుపరచబడినది? "ఎందుకు" అనునది బహుశా (1) సున్నతి యొక్క ప్రాధాన్యత మరియు (2) ఇశ్రాయేలులోని ఒక పెద్ద తాను నడిపించుటకుగాని పిలువబడిన ప్రజల కొరకు నమ్మకమైన విధేయతను చూపే ఒక మంచి మాదిరిని అందించుటలో తన యొక్క ప్రాధాన్యతలకు సంబంధించినది. ఒకవేళ తానే దేవుని యొక్క ధర్మశాస్త్రమునకు నమ్మకమైన విధేయుడు కాకపోతే మోషే దేవుని యొక్క విధానములో దేవుని ప్రజలను నడిపించలేకపోయేవాడు. తన కుమారునికి సున్నతి లేకపోవుటలో తన యొక్క అవిధేయత స్పష్టమయ్యేది. "అతడు దేవుని యొక్క ప్రాథమిక ఆజ్ఞలలో ఒక్కదానికైనా అవిదేయుడైతే మోషే ఇశ్రాయేలు ప్రజలను నడిపించలేకపోయేవాడు అని (ఆది. 17:10-

14)," Warren W. Wiersbe వివరించెను. [11] మొదటి పాఠకులకు, ఈ కథ విధేయత యొక్క ప్రాధాన్యత నొక్కి తెలుపుతూ మరియు ప్రత్యేకముగా "సున్నతి యొక్క గొప్ప ప్రాముఖ్యతను నాటకీయముగా తెలుపుచున్నది."[12]

ఈ కథ పుస్తకములోని ఇతర సంఘటనలతో సంబంధము కలిగి ఉన్నట్టుగా ఉంది. ఉదాహరణకు, ఇది దేవుడు ఐగుప్తీయుల జేష్ఠ కుమారులను భయపెట్టినట్లు లేఖనము తెలిపిన తరువాత మోషే యొక్క కుమారుని యొక్క సున్నతిని కలిగి ఉంది. రక్తము చిందించుట అను ప్రక్రియ కలిగిన కార్యము ద్వారా మోషే యొక్క జీవితం రక్షించబడింది, మరియు మోషే తరువాత ఒక "రక్తసంబంధమైన పెనిమిటి"గా పిలువబడినాడు. అదే విధముగా, నిర్గమాకాండము ఈ మాటలలో ఇశ్రాయేలీయులను ఎన్నుకొనుటను చిత్రీకరించనప్పటికీ, ఒక గొర్రెపిల్ల రక్తమును చిందించుట ద్వారా ఆ పడవ తెగులు విధ్వంసం నుండి ఇశ్రాయేలీయులు తప్పించుకున్నారు మరియు ఆపై, ఒక కోణంలో, దేవునికి "వివాహము" చేయబడినారు. ఇంకా, ఈ సంఘటన జరిగినప్పుడు, మిద్యాను యాజకుని నుండి అనుమతి పొంది, మోషే ఐగుప్తులోనికి ప్రవేశించుటకు అరణ్యమును వదలి వెళ్ళుచున్నాడు. తరువాత, రక్తము చిందించినప్పుడు మరియు జేష్ఠ కుమారులు మరణించినప్పుడు, మోషే అరణ్యములోనికి ప్రవేశించుటకు ఐగుప్తును విడచెను. ఐగుప్తులో ఒక దేవునిగా పరిగణింపబడుతున్న మరియు బహుశా మతపరమైన విధులు కలిగిన ఫరో నుండి అతడు అనుమతి పొందాడు. ఈ సమాంతరమైన విషయాలు యాదృచ్ఛికం కాకపోవచ్చు.

## అహరోను, మోషే, మరియు ప్రజలు (4:27-31)

**27మరియు యెహోవా మోషేను ఎదుర్కొనుటకు అరణ్యములోనికి వెళ్లుమని అహరోనుతో చెప్పగా అతడు వెళ్లి దేవుని పర్వతమందు అతని కలిసికొని అతని ముద్దు పెట్టుకొనెను. 28అప్పుడు మోషే తన్ను పంపిన యెహోవా పలుకుమన్న మాటలన్నిటిని, ఆయన చేయనాజ్ఞాపించిన సూచక క్రియలన్నిటిని అహరోనుకు తెలిపెను. 29తరువాత మోషే అహరోనులు వెళ్లి ఇశ్రాయేలీయుల పెద్దలనందరిని పోగుచేసి, 30యెహోవా మోషేతో చెప్పిన మాటలన్నియు అహరోను వివరించి, జనులయెదుట ఆ సూచక క్రియలను చేయగా జనులు నమ్మిరి. 31మరియు యెహోవా ఇశ్రాయేలీయులను చూడవచ్చి తమ బాధను కనిపెట్టెనను మాట జనులు విని తలవంచుకొని నమస్కారము చేసిరి.**

**వచనములు 27, 28.** దేవుడు **మోషేను** ఎదుర్కొనుటకు **అహరోనును దేవుని పర్వతమునకు** పంపెను - స్పష్టంగా సీనాయి పర్వతము, లేదా హోరేబు పర్వతము. మిద్యాను, మోషే పయనిస్తున్న ప్రదేశము, ఆ పర్వతమునకు తూర్పున ఉండవచ్చు. అహరోను ఏ సందేహము లేకుండా తన సహోదరుని మరలా కలుసుకొనుట "ఆనందము"గా ఎంచెను (4:14) మరియు ఒక ఆచాముగా **ముద్దు** పెట్టి అతనిని స్వాగతించెను. దేవుడు అతనికి చెప్పినవన్నీ మోషే అహరోనుకు తెలియజెప్పెను, మరియు వారిద్దరూ కలసి ఇశ్రాయేలు ప్రజలకు రాబోయే విమోచనా వార్తను

తెలుపుటకు ఐగుప్తుకు తిరిగివచ్చిరి.

**వచనములు 29-31. పెద్దలందరూ** కలిసి కూడుకొనిన తరువాత, **మోషే అహరోనులు దేవుని యొక్క మాటలన్నియు** వారికి చెప్పెను మరియు దేవుడు వారికి దయచేసిన **సూచక క్రియలను చేసిరి.** ఫలితంగా, మోషే మరియు అహరోనులు చెప్పబోవువాటిని నమ్ముట ద్వారా వారు తగిన రీతిలో స్పందించారు. దేవుడు వారి మొరను విన్నాడు అనుటకు మోషే యొక్క రాక ఒక సాక్ష్యము గనుక (2:23), **వారు తలవంచుకొని నమస్కారము చేసిరి.** 4వ అధ్యాయము, అందువలన, ఒక గొప్ప గమనికతో ముగుస్తుంది. దేవుడు తన ప్రజల యొక్క మొరను విన్నాడు! ఆయనకు వారి బాధను గూర్చి తెలుసు, మరియు ఆయన ఒక అద్భుతములు - చేసి విడిపించేవానిని పంపెను! ఇశ్రాయేలు ప్రజలు గొప్ప నిరీక్షణ కలిగి యున్నారు! కాని దురదృష్టం ఏమంటే వారికున్న నిరీక్షణ/ఆశలు అంత త్వరగా నెరవేరునవి కావు.

## అన్వయము

### సాకులు (అధ్యా. 3; 4)

దేవునికి మోషే యొక్క ప్రశ్నలను సాకులు అను ఒక ప్రసంగము యొక్క పరిచయ భాగములో వాడవచ్చు. ఈ పాఠము తన సాకులతో ప్రారంభమై అలాగే పరిశుద్ధ గ్రంథములో ఇదేవిధంగా వివిధ సాకులను తెలిపిన ఇతర వ్యక్తులతో కూడా కలిపి చెప్పవచ్చు - ఆదాము, అహరోను, సౌలు, విందునకు పిలువబడినవారు (లూకా 14:16-24), మరియు ఇతరులు - ఆ తరువాత క్రైస్తవులుగా మారే క్రమంలో లేదా క్రైస్తవులు ఉండవలసినంత విశ్వాసముగా ఉండలేకపోవడానికి నేటి ప్రజలు చెప్పే అనేకమైన సాకులతో కూడా జతచేసి ఒక మంచి పాఠమును చెప్పవచ్చు.

మరో విధంగా ప్రయోగించాలంటే ఒక పాఠము మొత్తమును మోషే యొక్క సాకులతో సంబంధించి నేటి కాలమందు ప్రజలు చెప్పే అనేకమైన సాకులతో కూడా కలిపి చెప్పవచ్చు. (1) "నేనెంతటివాడను?" అని మోషే అడిగెను, దేవుని శక్తి వారిని యోగ్యులుగా చేస్తుందని గుర్తించకుండా, కొందరు వారు అయోగ్యులని నమ్ముతారు. (2) "నీవు ఎవరు?" కొందరు స్పందించారు ఎందుకంటే వారు దేవుని యొక్క స్వభావాన్ని అర్థంచేసుకోరు. (3) "వారు నమ్మరు." బహుశా "నేను ఎందుకు నమ్మాలి?" అను ఈ నెపము ఈ రోజుల్లో అతి దగ్గరగా ఉన్న పద్ధతిగా చెప్పవచ్చు. దేవుడు మనకు గుర్తులు అందిస్తాడు, అవి మన నమ్మికకు సహాయపడేందుకు బైబిలులో లిఖించబడ్డాయి. (4) "నేను మాట నేర్పరిని కాను." "నేను చేయలేను" అను సంలక్షనము అనేక ప్రజలను క్రైస్తవులు కాకుండా లేదా క్రైస్తవులుగా వారి సామర్థ్యాన్ని నిర్వర్తించకుండా చేస్తుంది. (5) "వేరొకనిని పంపుము." విషయం యొక్క గుండెకాయ ఏమిటంటే కొంతమంది దేవుని పిలుపునకు జవాబివ్వరు. దేవుడు నీవు చేయాలనుకున్నది *వేరే ఎవ్వరూ* చేయలేరు అని వారు తెలుసుకొనవలసిన అవసరత ఉంది.

## దేవునితో తిరిగి మాట్లాడుట (అధ్యా. 3; 4)

“దేవునితో తిరిగి మాట్లాడుట” లేదా ఆయనతో వాదించుట సరియైనదా? ఏమి చెయ్యాలన్న ఆయన ప్రణాళికకు వ్యతిరేకముగా మాట్లాడుటకు మనము ప్రయత్నించవచ్చా? మోషే చేసాడు, మరియు దేవుడు అతనితో సహనము కలిగియున్నాడు. యోబు చేసాడు, దేవుడు అతనితో సహనము కలిగియున్నాడు. బహుశా మనము ప్రార్థనలో దేవుని యొద్దకు వెళ్లినప్పుడు మన హృదయము యొక్క నిజమైన భావాలను వ్యక్తపరచుటకు అయిష్టంగా ఉంటున్నాము. మోషే చేసినట్లుగా, ఒకవేళ మనము కూడా దేవునితో మరింత నిష్కపటంగా మరియు నిస్సంకోచంగా మాట్లాడటం అవసరం. దేవునితో ధైర్యముగా మాట్లాడుట విశ్వాసమును చూపుతుంది, అది లేకపోవడం కాదు. చివరిగా, ముఖ్యమైన ప్రశ్న “మనము ‘తిరిగి దేవునితో మాట్లాడామా’?” అనునది కాదు కానీ “కనీసం మనము దేవుని చిత్తానికి లోబడ్డామా?” మోషే లోబడ్డాడు, మరియు యోబు లోబడ్డాడు. మనము అలాగుననే చేయాలి.

## నేడు దేవుని యొక్క పిలుపు (అధ్యా. 3; 4)

మోషే వలె దేవుని చేత పిలువబడ్డామా? ఒక విధముగా, అందరూ క్రైస్తవులయ్యేందుకు సువార్త ద్వారా పిలువబడిన వారే (1 థెస్స. 2:14). “దేవుని పిలుపు యేసు క్రీస్తు ద్వారా ప్రతీ వ్యక్తికీ విస్తరించబడింది” అని Waldemar Janzen వ్రాసాడు.[13] మనము క్రైస్తవులమైన తరువాత మనము “పిలువబడిన” వారము (1 కోరింథీ. 1:9; ఎఫెసీ. 4:1; కొలస్సీ. 3:15). మనము దేవుని యొక్క “ఎన్నుకొనబడిన వారము”గా సూచించబడ్డాము (కొలస్సీ. 3:12; KJV). మరో కోణంలో, మనమందరం దైవాదీనముగా మనకు ఇవ్వబడిన ప్రత్యేకమైన తలాంతులను ఉపయోగించి సంఘములో ఒక ప్రత్యేకమైన సామర్థ్యముతో సేవ చేసేందుకు “పిలువబడ్డాము.” ప్రతీ వ్యక్తీ ఒక క్రైస్తవుడయ్యేందుకు దేవుని యొక్క పిలుపును గూర్చి జాగ్రత్తపడాలి మరియు తరువాత అతడు లేదా ఆమె జీవితము కొరకు దేవుని యొక్క “పిలుపును” అంగీకరించాలి.

## “నీ చేతిలోనిది ఏమిటి?” (4:2)

దేవుడు తన ప్రజలను ఐగుప్తు నుండి తన ప్రజలను బయటకు నడిపించుటకు మోషేను పిలుచుకొనెను, కానీ మోషే దేవుని యొక్క పిలుపును అంగీకరించుటకు విముఖత చూపాడు. భాగంలో, అతడు ఆ పనిని చేయుటకు చేతకాని వాడని భావించాడు. 4:1లో “వారు నన్ను నమ్మకపోయిన యెడల . . . ?” అని అతడు అడిగెను, “నీ చేతిలోనిది ఏమిటి?” అని ఉత్తరమిచ్చెను. అది గొప్పదేమీ కాదు - గొర్రెల కాపరి కర్ర. అయితే, ఇది ఇశ్రాయేలీయులను విడిపించుటకు దేవుడు ఉపయోగించిన పరికరమాయెను. మోషే తెలుసుకోవలసినది, ఒకవేళ మనము ఎంతటి అయోగ్యులమైనప్పటికి లేదా అనుకున్నా, దేవుడు మనద్వారా తాను చేయాలనుకున్న

విధిని మన యొద్ద ఉన్నదానిని ఉపయోగించి పూర్తిచేస్తాడు. మనము ఈ క్రింది సత్యాలను అనుసరించాలి:

*ప్రతీ ఒక్కరి చేతిలో ఏదో ఒకటి ఉంటుంది.* దేవుని సేవలో ఉపయోగించుటకు మనందరిలో ఏదో ఒక తలాంతు లేదా బహుమానము ఉంటుంది. "ఐదు - తలాంతుల" ప్రజలు, "రెండు - తలాంతుల" ప్రజలు, మరియు "ఒక - తలాంతు" ప్రజలను గూర్చి తలాంతుల ఉపమానము బోధిస్తుంది; కానీ దేవుని రాజ్యములో "సున్నా - తలాంతుల" ప్రజలు లేరు. (తలాంతులు ధనము యొక్క మొత్తాలు, కానీ మనము ఆ పదము ఉపయోగించునప్పుడు "తలాంతులు" బోధనలో "సామర్థ్యాలు"గా వర్తింపజేయవచ్చు.) దేవుడు సంఘములో ప్రతీ సభ్యునికీ ఒక తలాంతును ఇచ్చాడు, అది ఆయన సేవలో ఉపయోగించవచ్చు (రోమా. 12:3-8). ఒక నిర్దిష్టమైన బహుమతి లేదా సామర్థ్యం లేకపోవడం మన యొద్ద ఇచ్చుటకు ఏమీ లేదు అని అర్థము కాదు (అపొ. కార్యములు 3:6 చూడండి).

*మన చేతిలో ఏదైతే ఉందో, దానిని ఆయన సేవలో వాడాలని మనకొరకు దేవుడు కోరుకుంటాడు.* మనకున్న తలాంతులు క్రీస్తు యొక్క శరీరమును నిర్మించుటకు ఉపయోగించాలి (రోమా. 12:3-8; 1 కోరింథీ. 12; ఎఫెసీ. 4:11-16; 1 పేతురు 4:10, 11). మనకు కలిగిన దానిని, దేవుడు తన మహిమ కొరకు తన సేవలో ఉపయోగిస్తాడు. ఒకవేళ దేవుడు తన ప్రజలను విడిపించుటకు ఒక గొర్రెల కాపరి కర్రను ఉపయోగించ గలిగితే, ఆయన ఉద్దేశ్యాలను నెరవేర్చుటకు ఆయన మన సామర్థ్యాలను, మన విద్యను, మన వృత్తులను, మన స్థితులను మరియు మన బాంధవ్యాలను ఉపయోగించుకుంటాడు. మోషే వలె, ఒకవేళ మీరు కూడా "దేవుడు నన్ను ఉపయోగించుకోలేడు ఎందుకంటే నేను ఏమీ చేయలేను" అని చెప్పినట్లయితే, దీనిని గురించి ఆలోచించండి: బాలాముతో మాట్లాడేందుకు దేవుడు ఒక గాడిదను ఉపయోగించుకున్నట్లయితే, ఆయన ఖచ్చితముగా నిన్ను అర్థవంతముగా ఉపయోగించుకుంటాడు.

*మనము దేవునికిచ్చినది ఏదైనా, ఆయన దాని యొక్క ఉపయోగమును విస్తరింపజేయగలడు.* ఒకవేళ ఎవరైనా "కర్ర ఎందుకు పనిచేస్తుంది?" అని మోషేను అడిగితే, అతడు "గొర్రెలను కాయుటకు మంచిది" అని చెబుతాడు. దేవుడు దాని యొక్క ఉపయోగమును ఎలా విస్తరించగలడో అతడు ఎన్నటికినీ ఊహించలేదు, అయినా దేవుడు చేయగలడు మరియు చేసాడు. అదే విధముగా, ఆయన తన కొరకు నీ ఉపయోగమును విస్తరింపజేయగలడు. యేసు ఆ బాలుని యొక్క రొట్టెలను మరియు చేపలను ఐదు వేల మందికి ఆహారముగా విస్తరించునట్లుగా (యోహాను 6:8-14), ఆయనకు నీవు ఇచ్చు దానిని దేవుడు విస్తరింపజేస్తాడు.

నీ చేతిలో ఉన్నది ఏమిటి? ఏదైనా సరే, దేవునికి ఇమ్మని బ్రతిమాలుకొనుచున్నాను, కానీ మొదటిగా, దేనినీ వెనుతిరిగి పట్టుకోకుండా, నిన్ను నీవు ప్రభువుకు సమర్పించుకోవాలి (రోమా. 12:1, 2; 2 కోరింథీ. 8:5).

సూచనలు

[1]Nahum M. Sarna, *Exploring Exodus: The Origins of Biblical Israel* (New York: Schocken Books, 1996), 54-61. [2]Waldemar Janzen, *Exodus*, Believers Church Bible Commentary (Scottdale, Pa.: Herald Press, 2000), 72 ప్రకారముగా ఇక్కడి విబేధము ఐచ్ఛికముగా కనబడుతుంది. [3]Ibid., 70-71. [4]నిర్గమ. 4:24-26 మరియు 4:24పై కొన్ని సూచనలు. Bruce M. Metzger and Roland E. Murphy, eds., *The New Oxford Annotated Bible with the Apocrypha*, rev. and enl. (New York: Oxford University Press, 1991), 74. [5]Julian Morgenstern, "The 'Bloody Husband' (?) (Exod. 4:24-26) Once Again," *Hebrew Union College Annual* 34 (1963): 66-70. [6]Hans Kosmala, "The 'Bloody Husband'," *Vetus Testamentum* 12 (1962): 20-22. [7]Gregory B. Smith, "An Exegesis of Exodus 4:24-26," unpublished paper for a graduate class on Exodus (Nashville: David Lipscomb University, 1991), S. Smith cited Rabbinic sources. [8]C. Houtman, "Exodus 4:24-26 and Its Interpretation," *Journal of Northwest Semitic Languages* 11 (1985): 88-89. [9]Smith, 10-11. [10]John Smith, *The Permanent Message of Exodus and Studies in the Life of Moses* (Cincinnati: Jennings and Pye, 1903), 83.

[11]Warren W. Wiersbe, *Be Delivered* (Colorado Springs, Colo.: Victor, 1998), 21. [12]Brevard S. Childs, *The Book of Exodus: A Critical, Theological Commentary*, The Old Testament Library (Louisville: Westminster Press, 1974), 104. [13]Janzen, 79.